# వీణాపాణి

-చిల్లర భవానీదేవి

సూర్యుడు పడమటి కొండల మధ్యకు తప్పుకుంటున్నాడు. సాయంకాలపు చల్లగాలికి కోతకు సిద్ధమై వాలిపోతున్న వరి మొక్కలు తమ బరువైన తలలతో లయగా నాట్యం చేస్తున్నాయి. నీటి కాలువ సన్నగా శబ్దించేస్తూ పాటపాడుతున్నట్లుగా ఉంది. ప్రకృతికన్య పరమాద్భుత సౌందర్యాన్ని చూస్తున్న రవి తన్మయుడై చేలగట్లమీద నడుస్తున్నాడు.

నీలిరంగు ఆకాశం నిర్మలంగా కన్పిస్తుంటే దాని క్రిందుగా తెల్లని కొంగలబారులు రవి మనోఫలకంపై మనోహర దృశ్యాన్ని చిత్రించాయి.

గాలి ఆలలపై తేలివస్తున్న మధుర సంగీత ధ్వని మంద్రస్థాయిలో విన్పిస్తున్నది. ఎంత మధురంగా ఉందా స్వరం! అనుకోకుండా ఆతని అడుగులు ఆ పాటవస్తున్న దిక్కుకేసి నడిచాయి.

మాగాణిచేల అంచులమీదుగా ఆ పాట వస్తున్న వైపు వెళ్తున్న రవి పాట దగ్గరవుతున్న కొద్దీ మరింత తన్మయుడయాడు.

ఉన్నట్టుండి రవి ఆగిపోయాడు. ఎదురుగా గడ్డివాముచాటున కూర్చునివుంది ఆమె. ఆమె సన్నటి పెదవుల కదలికలోనుండి ఉద్భవించిన ఆ పాట అతనికి మరింత మధురంగా వుంది. లేత నీలిరంగు చీర నల్లటి జాకెట్టుతో చామన ఛాయలో అతి సామాన్యంగా ఉందామె. విరబోసుకున్న ఆమె కురులు చల్లగాలితో ఆటలాడుతూ అతనికి స్వాగత గీతాలు పాడుతున్నాయి.

ఆమె అతని గమనించటంలేదు.

కృష్ణునికై వేచిన రాధలా ఒక విరహగీతం ఆలపిస్తున్నది.

కోయిల కూసినట్లుగా, సన్నని జలధార కొండపై నుండి ప్రశాంతంగా కిందకి ప్రవహించినట్లుగా, మకరందం కోసం పరిభ్రమించే తుమ్మెద రొదలా, గాజుల గలగలలా ఆమెగానం అతన్ని పరవశున్ని చేసింది.

పాట ఎప్పుడయిపోయిందో కూడా ఆతనికి తెలియదు. తన్మయత్వంలో కళ్ళు మూసుకొని అలాగే ఉండిపోయాడు. పాట ఆగిపోయిన కొంచెం సేపటికి తేరుకుని కళ్ళు తెరచిన అతనికి ఆమె కన్పడలేదు. ఆశ్చర్యపోయాడు రవి. ఇంతలోనే ఎక్కడికి పోయిందో! అనుకుంటూ చుట్టూ చూశాడు.

కాల పైని వెదురు వంతెనపై గబగబా నడుస్తున్న ఆమెని చూసి తనలో తాను నవ్వుకున్నాడు. ప్రశాంతంగా సాగే ఆమె పాటకు అవరోధం కల్గించినందుకు కొంచెం నొచ్చుకున్నాడు కూడా. ఏమైనా అమర గాయనీ మణులను సైతం ధిక్కరించగలిగే ఆ పాట

ఓహ్! ఆ గొంతులో ఉన్న మాధుర్యం అలాంటిది.

ఈ మారుమూల పల్లెలో ఇంతటి మధుర స్వర్నం ఉందని లోకానికేం తెలుస్తుంది! అనుకుంటూ చుట్టూ వ్యాపిస్తున్న చీకట్లని చూసి ఇంటికి బయలుదేరాడు రవి.

"ఇంతసేపా షికారు అమ్మ ఆప్యాయంగా విసుక్కుంటూ కాఫీ పెట్టి ఇచ్చింది.

ఇంతలో ఆదేస్వరం. సన్నటి రాగాలాపన.

చప్పున కాఫీ తాగటం ఆపేసి పెరట్లోకి పరిగెత్తినట్లుగా నడిచాడు

పక్కింటి పెరట్లో సన్నజాజులు కోసుకుంటూ ఆమె సన్నగా పాడుతోంది. మసక చీకటిలోనైనా ఆమెను గుర్తించలేక పోవటం అసాధ్యం అనుకున్నాడు రవి.

"కాఫీ ఇక్కడే వదిలేశావా! అమ్మ కేకకి ఉలిక్కిపడి లోపలికి నడిచాడు రవి.

కాఫీ తాగటం పూర్తిచేసి

"అమ్మా! ప్రక్కింటి జానకమ్మత్తయ్యను చూసివస్తానే" మెల్లగా అన్నాడు

"వాళ్ళులేరురా! బస్తీ కెళ్ళిపోయారు. ఇప్పుడు ఎవరో స్కూలు మాస్టరుట ఆయన, కూతురు ఉంటున్నారు. ఆ పిల్ల పాటలు అవీ బాగా పాడుతుంది" అంది అమ్మ. అమ్మ నేదైనా అడిగితే మొత్తం చెప్పేస్తుందని రవి ముందే ఊహించాడు.

"మనవాళ్ళేనా"

"మనవాళ్ళేలే!" అమ్మ వెనక్కితిరిగి మొహంలోకి చూసింది.

"ఏంలేదులే! వూరికే అడిగాను" చప్పున లేచి వరండాలోకి వచ్చాడు.

రాత్రి రవీంద్రుని గీతాంజలిమీద మనసు నిలవలేదు పది అయింది. ఆదేస్వరం. లోగొంతుకలో ఏదోపాట స్పష్టంగా తెలియటం లేదు. కానీ ఆ గొంతులో ఎంతటి మధురిమ ఉంది! పుస్తకం మూసేసి కళ్ళు మూసుకుని పాట వింటూ నిద్రలోకి జారాడు రవి.

పుట్టింది పల్లెటూళ్ళో అయినా చిన్నటినుండి హైదరాబాద్‌లో పినతండ్రిదగ్గరపెరిగి చదువుకొనే రవి స్వగ్రామం వచ్చేది చాలాతక్కువ. ఉద్యోగస్తుడయ్యాక ఇదే మొదటిసారి రావటం. రవికి సాహిత్యమన్నా సంగీతమన్నా తగని మక్కువ. అందుకే సంగీతమూర్తి అయిన రాగి ఆతని మనసునాకట్టుకోగలిగింది,

స్నానంచేసి తయారయి 'అలా వెళ్ళొస్తానమ్మా!' అంటూ వీధిలోకి నడిచి నేరుగా పక్కింటిలోకి అడుగుపెట్టాడు రవి.

ఆతని హృదయంలో అలజడి మొదలయి కంగారుగా అన్పించింది.

'మాస్టారూ!' పిలిచాడు మెల్లగా.తనగొంతు తనకే కొత్తగా అన్పించిందా క్షణంలో.

క్షణంసేపు నిశ్శబ్దం గాజుల గలగల ఆమె వచ్చింది. అతన్ని చూడగానే చిరునవ్వు నవ్వింది.

"మీరా! రండి లోపలికి"

వరండాలోంచి హాలులోపలికి వెళ్ళాడు.

**అవధులుదాటి ఆనందమయమైన ప్రపంచంలోకి అడుగు పెట్టాలనీ రససింధువుదాటి పరమానందం పొందాలనీ మహామహులు చేసిన ప్రయత్నమే అది గుండెలు పట్టని ఆనంద రసాస్వాదన ఆరోహణ అవరోహణలు అన్నీ అవలీలగా జరిగిపోయిన అనంతమైన రసధుని.**



పొందిగ్గా అమర్చి ఉంది. ఒక బీరువా నిండా పుస్తకాలు మాసినట్లు పాతగా ఉన్న అద్దాల్లోంచి కన్పడుతున్నాయి. రెండుమూడు పాత కుర్చీలున్నాయి.

"కూర్చోండి" ముక్తసరిగా అంది.

కూర్చున్నాడు. ఒక్కపక్కగా చాపమీద వీణపెట్టి ఉంది. అంటే వీణకూడా వచ్చన్న మాట. ఆమెతో ఏం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో, అసలు ఎలా మొదలెట్టాలో తెలటం లేదు రవికి ఇబ్బందిగా ఉంది. ధైర్యంచేసి లోపలికి వచ్చాడేగానీ మాట్లాడాలంటే బిడియంగా ఉంది.

"నాన్న స్కూలుకెళ్ళారు" అతనెంతసేపటికి మాట్లాడక పోవడంతో ఆమె అంది.

"మీరు మీరు" తడబడ్డాడు.

"నా పేరు అనూరాధ" ఆమె పేరు చెప్పింది.

"అదే మీరు నిన్న బాగా పాడారు" ఎట్లాగో చెప్పేశాడు

"థాంక్స్" అంటూ చిన్నగా నవ్విందామె. ఈ మాట చెప్పటానికింత కంగారా అన్నట్లుగా.

ఆ నవ్వు అతని గుండెల్లో కోటి వీణలు మోగించింది.

"వస్తానండీ మరి" అంటూ గబగబా అంగలు వేస్తూ వెళుతున్న అతన్ని చూసి

నవ్వుతుందామె. ఆమె మనసంతా అతనిపట్ల చిత్రమైన ఆలోచనలతో నిండిపోయింది.

గేటుదాకా వెళ్ళిన రవి ఒకసారి వెనుతిరిగి చూశాడు. ఆమె అక్కడే గుమ్మంలో నిలబడి అతనికేసి చూస్తున్నది. ఇద్దరి కళ్ళు కలిసాయి.

అతను మరింత ఆనందం ఎదలో నింపుకొని వెళ్ళిపోయాడు.

రవి ఒక్కడే కొడుకు కావటాన తల్లి దండ్రులు అతని మాట కాదనలేకపోయారు. రాధనే పెళ్ళి చేసుకొంటాననే అతని పట్టుదల నెరవేరిందాకా రవికి నిద్ర పట్టలేదు.

అనురాధకి రవి పైగల అభిప్రాయం అనురాగపూరితమైన ఆమె కన్నులే తెలియజెప్పాయి.

పెళ్ళి పెద్దల సమక్షంలో వైభవంగా జరిగింది.

రవి పెళ్ళికూతురిగా ఉన్న రాధని ఒక పాట పాడమని అడగటం, అతని కోరిక మన్నించి ఆమె పాడటం అది విన్న అతని తన్మయత్వం చూసి అంతా నవ్వుకుంటున్నా అతడు లెక్కచేయలేదు.

రాధతో హైదరాబాదులో కాపురం పెట్టిన రవికి కాలం వేగంగా పరిగెత్తుతున్నట్లనిపించింది.

ఒకరోజు ఆఫీసునుంచి ఇంటికొచ్చిన రవి ఎదుటి దృశ్యం చూసి ఆగిపోయాడు. రాధ జయదేవుని అష్టపది ఆలపిస్తుంటే ఆమె ఎదురుగా ఇంటిపక్క గిరిజ.

లోపలికి నడిచాడు పాట వింటూ. తల నెప్పిగా ఉంది. కాఫీ తాగాలి. రాధ వస్తుందేమోనని ఎదురుచూశాడు. ఆ తర్వాత రెండు పాటలు గిరిజ అడగటం ఆమె పాడటం అంతా అయి గిరిజను పంపి రాధ లోపలికి వచ్చేసరికి దాదాపు గంట అయింది.

"అయిందా కచేరీ" కోపంగా ఉందాతని స్వరం.

రాధ తెల్లబోయింది ఎన్నడూ చూడని అతని కోపాన్ని చూసి.

"లేకపోతే ఏమిటిది? మొగుడు వచ్చాడు ఆఫీసు నుంచి అనే జ్ఞానం లేకుండా కబుర్లు కచేరీలు" అరిచాడు దాదాపుగా అతనికా క్షణంలో రాధ తనని నిర్లక్ష్యం చేస్తుందనే భావన తప్ప మీరేమీ తోచటంలేదు.

కన్నీళ్ళు నిండిన రాధ మాట్లాడకుండా వెళ్ళి కాఫీ తెచ్చి ఇచ్చింది.

"ఇకనుంచీ ఆ వీణ ముట్టుకోకు. మన శ్శాంతి లేకుండ చేస్తున్నావు.

తల నెప్పి తగ్గటంకోసం తప్పనిసరై కాఫీ తాగి మొహం కడుక్కొని ముందు గదిలోకి వచ్చాడు.

కుర్చీలో కూర్చుని దీనంగా శూన్యంలోకి ఏదో పోగొట్టుకున్నదానిలా చూస్తోంది రాధ. ఆమెకళ్ళ వెంట కన్నీరు కారుతోంది.

తానెంత తప్పుగా ప్రవర్తించాదో అర్థమయింది. తనమీద తనకే పట్టరాని కోపం వచ్చింది.

"రాధా" పిలిచాడు.

అతనికేసి చూసిన రాధ దోసిట్లో మొహం దాచుకొని బావురుమంది. సనిశితమైన స్త్రీ హృదయం వ్యక్తపరిచే ఆవేదన సూటిగా అతని గుండెల్ని తాకింది.

"నన్ను క్షమించు రాధా! చిరాకులో నిన్ను నొప్పించాను" అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు.

"ఎందుకు క్షమించటం? మీరు మగవాళ్ళండీ! ఏదైనా మాట్లాడుతారు" తీవ్రంగా అందామె ఎర్రబడిన మొహంతో. "సారీ రాధా! ఎంతో తల నెప్పిగా ఇంటికి రాగానే నువ్వు నవ్వుతూ ఎదురు రావాలని నా కోరిక. అందుకే అంతసేపు నువ్వు నాగురించి పట్టించుకోకపోతే కోపంలో అనేశాను. రాధా! నువ్వు పూర్తిగా నా స్వంతమనే భావన నాచేత ఇలా ప్రవర్తించేలా చేసింది. ప్లీజ్ రాధా నన్నర్థంచేసుకో...." అతని కంఠంలోని ప్రేమానురాగాలకు ఆమె మరేం మాట్లాడలేక నిస్తేజంగా లేచి వంటింట్లోకి వెళ్ళబోయింది.

చేయిపట్టి లాగాడు రవి.

విసురుగా వచ్చి అతని హృదయంపై పడిందామె.

'అలక మానకపోతే ఇదే శిక్ష' అంటూ ఆమెను తన కౌగిలిలో బంధించి మరి మాట్లాడనీయలేదు. భర్త కౌగిలిలో ఉన్న రాధలో పరస్పర సంఘర్షణతో ఉన్న అనేక ఆలోచనలు చోటు చేసుకున్నాయి.

ఆ తర్వాత రాధ పాట పాడినట్లే కన్పించలేదు. అతను కూడా అడగలేదు. రవి ఎదురుగా నవ్వాలని నవ్వే రాధ హృదయంలో అంతులేని వ్యధ. తనదైన ఏదో వస్తువును దొచేసిన బాధ అది.

రవి ఆమె బాధను గ్రహించలేదు.




### నాన్న

"చిన్నపిల్లలు అమ్మా అని ఎందుకేడుస్తారు? నాన్నా అని ఏడవరేం?" అడిగాడు రవి, హరిని.

"అంత చిన్నవయస్సులో నాన్న ఎవరో ఎలా తెలుస్తుంది?" చెప్పాడు హరి.

—ఆర్. మోహనరెడ్డి (పెద్దపల్లి)





గడ్డి

ఓ పల్లెటూరి ఆసామికి పట్నంలో గేదెలు వాల్‌పోస్టర్‌లు తినడం కినిపించింది.

"పాపం ఇక్కడ గేదెలకి గడ్డి కూడా దొరకడంలేదేమో" అన్నాడు.

"అవును బాబు....ఇక్కడ గడ్డి తినే మనుషులెక్కువ...." అన్నాడు పక్కనున్న రిక్షావాడు.

-డి. ఎ. పి. శాస్త్రి (పిఠాపురం)

వీణ వాయించమనిగానీ, పాట పాడమనిగానీ అడగటంలేదు. ఆనాటి సంఘటన ఆమె వల్ల అతని ప్రవర్తనను మార్చేసింది. ఆ ప్రసక్తే తేవటం మానేశాడు.

ఎవరైనా వచ్చి అడిగినా రాధ ఏదో సాకు చెప్పి తప్పించుకుంటున్నదిగానీ వీణ బయటికి తీయటంలేదు. రోజురోజుకు తినటం మానేస్తున్నది. చిక్కినట్లున్న రాధని చూసి "ఏమిటి రాధా! ఎందుకు చిక్కిపోతున్నావు" లాలనగా అడిగాడు రవి.

"నాకేం! బాగానే ఉన్నాను. ఇంత ప్రేమగా చూసే మీరుంటే చిక్కటమేమిటి" అంది రాధ అతని కళ్ళలోకి చూస్తూ. కానీ ఆమె అంతరంగంలో జరిగే యుద్ధం అర్థం చేసుకోలేదు రవి. సంగీతం అంటే చిన్నప్పటి నుండీ వున్న శ్రద్ధ, భర్త పైని ప్రేమ. ఆ రెంటినీ మనస్ఫూర్తిగా అనుభవించలేని ఇప్పటి తన అశక్తత. వీటిమధ్య నలిగిపోతోంది రాధ.

రవి సమక్షంలో మనిషిలా నటిస్తుంది. అతని పరోక్షంలో పూర్తిగా మట్టిబొమ్మలా వుండిపోతోంది.

ఆ రోజు రాధ పుట్టినరోజు

తలంటుకున్న కురులు ఆరబెట్టుకుంటూ గులాబీ మొక్కల మధ్య తిరుగుతున్న రాధను కిటికీలోంచి చూస్తూ 'చక్కనమ్మ చిక్కినా అందమే' అనుకున్నాడు రవి.

ఏదో సన్నటిరాగం ఆమె పెదవుల కలయిక నుండి పుట్టి గాలికి పరిమళం కల్గిస్తోంది.

ఆదేపాట తను మొదటిసారిగా విని ఆకర్షితుడైనపాట. తమ తొలికలయికను గుర్తు చేసుకున్నాడు రవి.

అనుకోకుండా ఆమెకేసి నడిచాడు.

అతన్ని చూడగానే ఆమె పెదవులకు తాళం పడింది.

"ఆపేశావేం. పాడు!" అన్నాడు ఆప్యాయంగా.

"ఉహూ...." తల అడ్డంగా వూపింది.

"ఎందుకు"

"పాడలేనండీ! పదండి ఆఫీసుకు టైమవుతోంది"

"నీ మొహం..." అని ప్రేమగా వీపుపై తట్టి లోపలికి నడిచాడు.

అతడు బ్రతిమాలి తనచేత పూర్వంలాగే పాడించుకొని అల్లరి చేయాలని ఆశించిన రాధ మనసు చిన్నబోయింది.

రవి ఆఫీసుకు వెళ్ళగానే ఆమెలోని ఆలోచనలు ఉధృతమై తీవ్రమైన తపన మొదలయింది.

తనివితీరా వీణమీద పాడుకోవాలనేఆకాంక్ష రవి సాయంత్రం దాకారాడు స్వేచ్ఛ స్వాతంత్రం తనదే.

మూలనున్న వీణ పెట్టెవైపు నడిచింది. దానికుండా ఎన్నాళ్ళ దుమ్ము జాగ్రత్తగా దులిపి వీణ బయటికి తీసింది.

మూగవోయిన ఆ వీణ ఆమె మూగ మనసుకు ప్రతి రూపంలా పడి ఉందిన్నాళ్ళూ.

ఒడిలోకి చేసుకొని శృతి చేసి ఆప్యాయంగా ఒకసారి మీటింది.

'ట్రింగ్....'

అంతే! తర్వాత ఆమె వేళ్ళు లయబద్ధంగా కదిలటం, సర్వం వీణాగానంతో కలసి పరవశించటం ఆమెకే తెలియకుండా జరిగిపోయింది.

అవధులు దాటి ఆనందమయమైన ప్రపంచంలోకి అడుగుపెట్టాలనీ, రస సింధువు దాటి పరమానందం పొందాలనీ మహామహులు చేసిన ప్రయత్నమే అది. గుండెలు పట్టని ఆనంద రసాస్వాదన. ఆరోహణ అవరోహణలు అన్నీ అవలీలగా జరిగిపోయి అనంతమైన రసధుని ఆమెలో పొంగిపొర్లుతోంది.

ఏదో తన్మయత్వం, ఏదోఆవేదన. అద్భుత భావన, తిన్మీలన తన్మయత.

ఆమె పుట్టిన రోజని వీణాపాణి బొమ్మ ప్రజెంట్ చేద్దామని తెచ్చిన రవి ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి కాళ్ళకి బంధం వేసినట్లు ఆగిపోయాడు.

కన్నీళ్ళతో రాధ వీణని తడిమి తడిమి కన్నబిడ్డను తడిమి చూసుకునే తల్లిగా చూసుకుంటున్నది. వీణ పైని ప్రతి మెట్టు. ప్రతి తీగా ప్రతి అణువు అమితప్రేమగా స్పర్శిస్తున్నది ఆమె కన్నీళ్ళు వీణని అభిషేకిస్తున్నాయి.

అంతులేని దుఃఖోద్వేగాలతో వీణ నెత్తుకొని లేచిందామె ఆమె కళ్ళలో తుఫాను తర్వాత ఏర్పడిన ప్రశాంతతలాంటి నిర్ణయం.


వీణని బలంగా విసిరి నేలకేసి కొట్టబోయింది.

అంతదాకా గమనిస్తున్న రవివచ్చి ఆపాడు.

"ఏం పని చేస్తున్నావు రాధా! మతిపోయిందా" కోప్పడ్డాడు.

"వదలండి .... ఎన్నాళ్ళనుండో అనుభవిస్తున్న ఈ బాధ తీరిపోనివ్వండి. ఇది ఎదురుగా ఉన్నంతసేపు నేనూరుకోలేను. నా

రైల్లో



జలుబు వల్ల ఓ మంచి
రోజును పాడవనివ్వకండి



జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారటం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరటం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్లు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది




### తేడా ?

స్త్రీల హక్కుల గురించి వాదించుకుంటున్నారు అప్పారావు, ఆనందరావు.

"స్త్రీలు పురుషులు సమానమే. అయినా మనకీ, వాళ్ళకీ తేడా ఏం వుంది?" అన్నాడు అప్పారావు.

"మీకూ వాళ్ళకీ తేడా లేకపోవచ్చు, నాకూ వాళ్ళకీ బోలెడంత తేడా వుంది" అన్నాడు ఆనందరావు.

—జి. శివశంకర్ రావు (గొల్లప్రోలు)

విద్యను సమాధిచేయలేను. అందుకే ఇది నాశనం కావాలి. వదలండి..." పెనగులాడింది రాధ ఆవేశంగా.

అతనికి మత్తు దిగినట్లయింది. ఒక కళాకారిణి ఆమెలోని విద్యను చంపుకొనే పరిస్థితి కల్పించిందెవరు? తనే! తనే ఆమెను స్వంతం చేసుకోవాలని, తనకుతప్ప ఆమె సంగీతం మరెవ్వరూ వినరాదని, ఆంక్షలు విధించి, చివరకు ఆమెలోని కళని చంపేస్తున్నాడు. కళకు పరిధులు బిగించి తనకుకూడా దక్కకుండా చేసుకుంటున్న మూర్ఖుడు తనే.

ఆమె కళ్ళలోకి చూశాడు దీనంగా. వీణ దించి చాపమీద పెట్టాడు.

"నన్ను క్షమించు రాధా! నీ మనసునెంతగాయపరచానో నాకర్థమయింది. సంగీతమనేది నాలుగు గోడలమధ్యగా నీ వీణ పెట్టిలోగానీ, మనిషి గుండెలోగానీ బంధించే వస్తువుకాదని తెలుసుకున్నాను. అజ్ఞానంతో కళ్ళుమూసుకొనిపోయి అహంకారంగా ప్రవర్తించి ఒక సంగీత సరస్వతిని అవమానించాను" అంటూ తను తెచ్చిన వీణాపాణి బొమ్మని ఆరాధనగా రాధకందించాడు.

రాధ ఆనందంగా రవికేసి ఇది కలా నిజమా అన్నట్లు చూసింది.

అతని కళ్ళలో అనురాగం చూసిన రాధ చాలా కాలం తరువాత మనస్ఫూర్తిగా, హాయిగా నవ్వింది. *